క్లుప్తంగా

టీకాలు తప్పనిసరి

పెద్దశంకరంపేట(మెదక్): ఐదేళ్లలోపు చిన్నారులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని వైద్యులు వికాస్, వేదశ్రీ అన్నారు. సోమవారం స్థానిక సబ్‌సెంటర్‌లో మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో సిబ్బంది యాదయ్య, సాయిలు, ఏఎన్‌ఎం కమల తదితరులున్నారు.

హిందూ ధర్మాన్ని కాపాడాలి

వీహెచ్‌పీ ప్రాంత ధర్మప్రసాద్ సహ ప్రముఖ్

రేగోడ్(మెదక్): పార్టీలకతీతంగా హిందు ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని విశ్వ హిందు పరిషత్ ప్రాంత ధర్మప్రసాద్ సహ ప్రముఖ్ అన్నారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలో సోమవారం విశ్వ హిందు పరిషత్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కొండాపూర్ విశ్వ హిందు పరిషత్ నాయకులు ఆయనకు ఘన స్వాగతం, అనంతరం సన్మానించారు. కొండాపూర్ హనుమాన్ మందిరం నుంచి రేగోడ్ బసవేశ్వర విగ్రహం వరకు బైక్ ర్యాలీతో నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్.రవివర్మ జైహింద్ రెడ్డి, రామారావు దేశ్ పాండే, విశ్వేశ్వర్, కొండాపూర్ విశ్వ హిందు పరిషత్ నాయకులు ఆర్ ప్రభాకర్, అంబయ్య, ఆనంద్, అనిల్ వెంకట రాములు, ఉప్పరి రాజు, ప్యారారం నర్సప్ప, సాయగౌడ్, ప్రవీణ్, సాయిలు, సురేశ్‌గౌడ్, లాగిశెట్టి చింటు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

నర్సాపూర్: నర్సాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు సోమవారం పాఠ్య పుస్తకాలను ప్రిన్సిపాల్ రవీందర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాలేజీ లెక్చరర్లు జ్యోత్స్న, రమాదేవి, అతిక్, ఫాతిమా, ప్రణీత, నాగరాజు, రాజేశ్వర్, కళింగారెడ్డి, పాండునాయక్, శ్రీహరి, నజీమా పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ సాధన కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో రామాయంపేటలో నిర్వహిస్తున్న దీక్షలు సోమవారానికి 134 రోజులకు చేరుకున్నాయి. డివిజన్ మంజూరు చేయించే బాధ్యత మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిదేనని వారు స్పష్టం చేశారు. డివిజన్ ప్రకటించేవరకు తమ ఆందోళన కొనసాగుతూనే ఉంటుందన్నారు.

పరామర్శ

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కూకుట్లపల్లి గ్రామానికి చెందిన నీరుడి బట్టయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో సోమవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

చీడపీడల నివారణకు చర్యలు

చిలప్‌చెడ్(నర్సాపూర్): పంటల్లో వచ్చే చీడపీడల నివారణకు సరైన సస్యరక్షణ పాటిస్తే పంటలు భద్రంగా ఉండడంతో పాటు, అధిక దిగుబడి సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి బాల్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని జగ్గంపేట్, రహీంగూడ, గౌతాపూర్ గ్రామాల్లో పత్తి, వరి పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఓ భూపాల్, రైతులు పాల్గొన్నారు.

ఎస్‌ఐగా ఎంపిక

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని శివాయిపల్లి గ్రామానికి చెందిన యువకుడు ఎస్‌ఐగా ఎంపికయ్యాడు. సివిల్ ఎస్‌ఐ ఫలితాల్లో గ్రామానికి చెందిన చిల్కముక్కు మధుసూదన్ ఉత్తమ మార్కులు సాధించి ఎంపికయ్యాడు. కాగా అతని తండ్రి అనంతరావు మృతి చెందగా, తల్లి సత్యమ్మ, చెల్లెలు ఉన్నారు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి ఎస్‌ఐగా ఎంపికైన మధుసూదన్‌ను గ్రామస్తులు, స్నేహితులు అభినందించారు.

హవేళీఘనపూర్‌లో..

హవేళీఘనపూర్: హవేళీఘనపూర్‌కు చెందిన మధ్య తరగతి కుటుంబానికి చెందిన యువకుడు రాఘవేంద్ర ఎస్‌ఐగా ఎంపికయ్యాడు.

తల్లిపాలు శ్రేష్ఠం

వెల్దుర్తి(తూప్రాన్): తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠమైనవని ఎంపీపీ స్వరూపనరేందర్‌రెడ్డి అన్నారు. వెల్దుర్తిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని సంగాయిపేట అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోష్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అల్లాదుర్గం(మెదక్): మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాలపై అవగాహన కల్పించిన వారిలో అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, సంతోష, సుజాత, పూర్ణిమా, సుక్కుబాయ్ పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): మండలంలోని నస్కల్ గ్రామంలో నిర్వహించని తల్లిపాల వారోత్సవాల్లో సర్పంచ్ కవిత, ఉప సర్పంచ్ జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించండి

కౌడిపల్లి(నర్సాపూర్): విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మండల నోడల్ అధికారి బాలరాజు తెలిపారు. సోమవారం ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమంలో భాగంగా గణితంపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. రిసోర్స్ పర్సన్స్ జ్ఞానప్రకాష్, బాలశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నాసిరకంగా మరమ్మతు పనులు

- ప్రహరీ ఇతర పనులకు నాణ్యతలేని రాళ్ల డస్ట్ వినియోగం
- కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ



ఆరోగ్య కేంద్రం వద్ద రాళ్ల డస్టు

అల్లాదుర్గం(మెదక్): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మతు పనులకు రూ. 30 లక్షలు మంజూరయ్యాయి. అయితే నాణ్యత లేకుండా కాంట్రాక్టర్ చేపడుతున్నారని ఆరోగ్య కేంద్రం అధికారులు ఇటీవల డిప్యూటీ డీఎంహెచ్‌ఓకు ఫిర్యాదు చేశారు. ఆ నిధులతో ప్రహరీ, ఫ్లోరింగ్, టాయిలెట్స్, సీసీ రోడ్డు పనులు చేపట్టాల్సి ఉంది. కాగా సిమెంట్, ఇసుకకు బదులు రాళ్ల డస్టుతో పనులు చేపడుతున్నారు. భవనం శ్లాబ్ నుంచి నీళ్లు ఉరుస్తుండటంతో 15 రోజుల క్రితం ఫ్లోరింగ్ చేశారు. ఇటీవల వర్షం కురవగా ఉరిసిందని ఆరోగ్య సిబ్బంది చెప్పారు. లక్షలు ఖర్చు చేసినా ప్రయోజనం లేకుండాపోయిందని స్థానికులు పేర్కొంటున్నారు. జూలై 2న ఆస్పత్రిలో రోగుల అవస్థలు అనే కథనం సాక్షి వెలుగులోకి తెచ్చింది. 3న పీఆర్‌ఈఈ, 25న కలెక్టర్ రాజర్షిషా సందర్శించి కాంట్రాక్టర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సక్రమంగా పనులు చేయకుంటే నోటీసులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పనులు త్వరగా చేపట్టాలని సూచించారు.

అధికార పార్టీ అండదండలతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నట్లు స్థానికులు ఆరోపణలు చేస్తున్నాయి.

ప్రహరీ, సీసీ రోడ్డు పనులకు రాళ్ల డస్టు ఆరోగ్య కేంద్రం వద్ద అతను వేసినట్లు తెలిపారు. పీఆర్ శాఖ అధికారులు మద్దతు ఉందని విమర్శలున్నాయి. కాగా కంకర లోడు తీసుకొని లారీ రాగా, ఆరోగ్య కేంద్రం వద్ద ఉన్న పాత సిమెంట్ రోడ్డు నెర్రలు ఇచ్చింది. ఇదిలా ఉండగా ప్రహరీ నిర్మాణం కోసం తీసిన గోతులు ప్రమాదకరంగా మారాయి.

ఇసుకతో పనులు చేయిస్తాం

శ్లాబ్ ఫోర్లింగ్ చేసిన ఒక చోట ఉరుస్తోంది వాస్తవమే. శ్లాబ్ ఉరవకుండా చర్యలు చేపడతాం. రాళ్ల డస్టు వాడకుండా ఇసుకతో పనులు చేయిస్తాం.

శ్రీనివాస్, పీఆర్ డీఈఈ , అల్లాదుర్గం

ఇప్పటికైనా పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రహరీకి తవ్విన గోతులు



లారీ రావడంతో పాడైన సిమెంట్ రోడ్డు

ఆవిష్కరణలకు ఆహ్వానం

- సృజనాత్మకత, ప్రతిభ చూపేందుకు అవకాశం
- ఈ నెల 10 వరకు దరఖాస్తుల స్వీకరణ

మెదక్ కలెక్టరేట్: స్థానిక సమస్యల పరిష్కారం లక్ష్యంగా తమలో దాగి ఉన్న నైపుణ్యాలను బయటపెట్టేందుకు ప్రభుత్వం ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం నిర్వహిస్తోంది. సొంతంగా తయారు చేసిన ఆవిష్కరణలను గుర్తింపునిచ్చేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యావేత్తలు, రైతులు, గృహిణులు, మెకానిక్‌లకు అవకాశం కల్పిస్తోంది. జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఆవిష్కరణల్లో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రదర్శనకు ఉంచుతారు. ఈ నెల 10వ తేదీలోగా ఆవిష్కరణ వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

సృజనాత్మకు ప్రోత్సాహం

ప్రదర్శనలో ఉత్తమమైన ఆవిష్కరణకు ప్రశంస పత్రం అందజేయడంతో పాటు రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారు. అక్కడ ఎంపికైన వారికి ప్రోత్సాహకం, పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వ సహకారం అందిస్తారు. గతేడాది నిర్వహించిన ఇంటింటా ఇన్నోవేటర్ ప్రదర్శనలో తూప్రాన్ జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల టీచర్ రజిత తయారు చేసిన సేంద్రియ దంతపొడి ఆవిష్కరణకు బహుమతి దక్కింది. కేవలం రూ.20లతో తయారు చేసిన ఈ పొడి దంత సమస్యలు, చిగుళ్ల వాపు ఇతరత్రా సమస్యలకు చెక్ పెట్టింది.

దరఖాస్తు ఇలా..

వివరాలను ఆరు వాక్యాలు రాసి, రెండు నిమిషాల వీడియో, ఆవిష్కరణకు సంబంధించి నాలుగు ఫొటోలు, ఆవిష్కర్త పేరు, వృత్తి, చిరునామా, ఫోన్ నంబర్‌ను జతచేసి 9100678543 నంబర్‌కు వాట్సాప్ చేయాలి. జిల్లా వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో పరిశీలించి ఉత్తమమైన వాటిని ఎంపిక చేస్తారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తారు. పూర్తి వివరాలకు జిల్లా సమన్వయ కర్త రాజిరెడ్డి 83285 99157 నంబర్‌లో సంప్రదించవచ్చు.

సద్వినియోగం చేసుకోవాలి



నైపుణ్యం ఉన్న ప్రతిభావంతులకు ఇది ఒక చక్కని వేదిక. రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలో అందరూ భాగస్వాములు కావాలి. సృజనాత్మకత, ప్రతిభ గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– రాజిరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి, మెదక్

లక్క పురుగులతో తంటాలు



గోదాముల వద్ద బియ్యంలో లక్క పురుగులు

మెదక్ మున్సిపాలిటీ: తినే తిండిలో.. తాగే నీటిలో లక్క పురుగులు కుప్పలు తెప్పలుగా వచ్చి పడడంతో ఇబ్బందిగా ఉందని పట్టణంలోని నవాబుపేట, గోల్కొండ వీధుల ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాముల్లో బియ్యం నిల్వల్లో లక్క పురుగులు పెరిగాయని, అధికారులు లక్క పురుగులు పట్టకుండా మందులు స్ప్రే చేయకపోవడంతో సమీపంలోని తమ ఇళ్లలోకి వస్తున్నాయని కాసపురం బాలరాజ్, నవాబుపేటకు చెందిన అశ్రఫ్ తెలిపారు. ఇంట్లో పడుకుంటే చెవిలోకి దూరుతున్నాయని, పురుగుల బాధతో ఎప్పటికప్పుడు ఇళ్లు శుభ్రం చేసుకుంటున్నామని, అధికారులు చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

గోదాం పరిసర ప్రాంతాల్లో ఇళ్లలోకి లక్క పురుగులు చేరుతున్నట్లు ఫిర్యాదు అందింది. గోదాములను ఇప్పటికే పెమిగేషన్ చేయించాం. మరోసారి పరిశీలించి చర్యలు చేపడతాం.

– సంతోష్‌రెడ్డి, రాష్ట్ర వేర్ హౌసింగ్ మేనేజర్

గద్దర్ సేవలు మరువలేనివి

జిల్లా వ్యాప్తంగా సోమవారం ప్రజా నౌక, ప్రజా గాయకుడు గద్దర్ చిత్రపటానికి పలు సంఘాలు, పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఆయా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో తన ఆటపాటలతో అలరించిన గద్దర్ సేవలు మరువలేనివని, ఆయన మరణం తీరనిలోటని పేర్కొన్నారు..



రామాయంపేటలో గద్దర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్, ఇతర సంఘాల నాయకులు



నర్సాపూర్‌లో..

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



కౌడిపల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



రంగంపేటలో ..

కౌడిపల్లి(నర్సాపూర్): జాతీయ చేనేత దినోత్సవాన్ని సోమవారం మండల కేంద్రం కౌడిపల్లిలో ఘనంగా నిర్వహించారు. కౌడిపల్లి మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిస్కె నర్సింలు ఆధ్వర్యంలో భక్త మార్కండేయ మహర్షి పద్మశాలి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం జిల్లా యువత విభాగం ఉపాధ్యక్షుడు తిరుమలేశ్, నాయకులు పద్మ దుర్గయ్య, డాక్టర్ పురుషోత్తం, పోల జనార్దన్, బీమేశ్, మంత్రి ఆంజనేయులు, రవి, శ్రీనివాస్, పోల పురుషోత్తం, నవీన్, శేఖర్, రంగేశ్, బాబాశేఖర్, ఆదిత్య, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్‌లో తెలంగాణ చేనేత, జౌళీ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలను నిర్వహించారు. పోటీల్లో చేనేత కళ వస్త్రధారణలో తమ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి ఆర్.గణేశ్ ప్రశంసా పత్రం అందుకున్నట్లు పాఠశాల హెచ్‌ఎం వెంకటరాజు తెలిపారు.

మండలంలోని రంగంపేట చేనేత సహకార సంఘం ఆవరణలో జాతీయ చేనేత దినోత్సవాన్ని చేనేత కార్మికులు, యువకులు నిర్వహించారు. చేనేత రంగ పితామహుడు కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు మాట్లాడుతూ.. రంగంపేట చేనేత కార్మికులకు ప్రస్తుతం పని దొరకక ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం చేయూతనిచ్చి తమను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు హరిదాస్, గోవర్ధన్, విశ్రాంత ఉద్యోగులు గంగారాం, వెంకటేశం, కార్మికులు పద్మ నాగరాజు, ప్రకాశ్, ఆంజనేయులు, శేఖర్, సుధాకర్, మాచిని నాగరాజు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో పద్మశాలి సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన చేనేత దినోత్సవంలో పద్మశాలి సంఘం మండలాధ్యక్షుడు శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు కిష్టయ్య, సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొల్చారం(నర్సాపూర్): మండలం వ్యాప్తంగా నేటి మంగళవారం మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ అహమదలీ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కొడిపల్లిలోని 132కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలన్నారు.

నూతన భవనంలోకి పాఠశాల



నూతన పాఠశాలలో విద్యార్థులు

సాక్షి ఎఫెక్ట్

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని లింగోజిగూడ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరిన విషయం గురించి సాక్షి దిన పత్రికలో ఈ నెల 3న పెచ్చులూడిన పాఠశాల పై కప్పు కథనం ప్రచురితమైంది. దీంతో కలెక్టర్ రాజర్షిషా ఆదేశాల మేరకు డీఈఓ రాధాకిషన్ చర్యలు చేపట్టారు. నూతనంగా నిర్మించిన పాఠశాల భవనంలోకి సోమవారం పాఠశాలను మార్చారు. సర్పంచ్ రవినాయక్ నూతన పాఠశాల భవనం ప్రారంభించి, అందులో విద్యా బోధన ప్రారంభించారు. శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం గురించి సాక్షి దినపత్రికలో ప్రచురించి సమస్య పరిష్కారానికి కృషి చేసినందుకు గాను గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రవికుమార్, అంగన్‌వాడీ కార్యకర్త కవిత, ఉప సర్పంచ్ పోచమ్మ, ఎస్‌ఎంసీ చైర్మన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్‌పై కత్తితో దాడి

మెదక్ మున్సిపాలిటీ: ఓ కౌన్సిలర్‌పై పాత కక్షలతో సొంత అన్న, అతని కుమారుడు కత్తితో దాడి చేసిన సంఘటన మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పట్టణ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని 17 వార్డ్ కౌన్సిలర్ ముస్లపురం రాజలింగంపై అతని అన్న విద్యాసాగర్‌కు వ్యవసాయ పొలం పంపకాల విషయంలో తరుచు గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో విద్యాసాగర్, అతని కుమారుడు రాజ్‌కుమార్ రాజలింగం వాకింగ్ వెళ్లి ఇంటికి వస్తుండగా ఇంటి సమీపంలో రాజలింగంతో పాటు అడ్డువచ్చిన అతని భార్య సరళపై కత్తితో దాడి చేసినట్లు, బాధితుడి ఫిర్యాదుతో సీఐ వేంకటేశ్ కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నిజాంపేట(మెదక్): పురుగుల మందు సేవించి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలలోకి వెళితే ... మండలంలోని నగరం తండాకు చెందిన గుగ్లోత్ బాబు(33) గత నెల 26న అప్పుల బాధ భరించలేక పురుగుల మందు సేవించాడు. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి అతన్ని సిద్దిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందిన్నట్లు అతని భార్య తెలిపారు. ఈ మేరకు పోలీసులు భార్య కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు.

విద్యార్థులపై ఆంక్షలు సరికావు



హెచ్‌ఎంను నిలదీస్తున్న బీజేవైఎం నాయకులు

నిజాంపేట(మెదక్): మండలంలోని నందిగామ గ్రామంలోని గుడ్ షెఫర్డ్ పాఠశాలలో సోమవారం హిందువుల విద్యార్థులపై పాఠశాల హెచ్‌ఎం ఆంక్షలు విధించిన్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం నందిగామ గ్రామంలోని గుడ్‌షెఫర్డ్ పాఠశాల హెచ్‌ఎం హిందువుల విద్యార్థినీలు చేతులకు గాజులు, నుదిటన బొట్టు, కాళ్లకి పట్టీలు పెట్టుకొని పాఠశాలకు రావొద్దని ఆంక్షలు విధించారని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హెచ్‌ఎంను నిలదీశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలను నడిపించాలన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు ప్రశాంత్ గౌడ్, ఆకుల రమేశ్, పిల్లల తల్లిదండ్రులు రమేశ్, విజయ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

శివ్వంపేట(నర్సాపూర్): గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం శివ్వంపేటలోని పలు వీధుల్లో పేరుకపోయిన గడ్డిని తొలగించేందుకు గడ్డి ముందు పిచికారీ చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉన్నారు.

◆ **విద్యార్థులకు వైద్య పరీక్షలు**

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలోని ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆయుష్ వైద్యాధికారి పద్మజ అవంతి వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. ప్రతీ విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని హెచ్‌ఎం రమేశ్ సూచించారు.

◆ **ఆర్థిక సాయం**

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంతో పాటు నందగోకుల్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను సోమవారం మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పరామర్శించి, ఒక్కొక్కరికీ రూ. 5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు రాంచంద్ర గౌడ్ మండలాధ్యక్షుడు లింగం గౌడ్, జిల్లా కార్యదర్శి మహేందర్, పట్టణాధ్యక్షుడు నసీరుద్దీన్, బోయిని చంద్రం, శ్రీనివాస్ గౌడ్, చింతల నాగరాజు, అందే స్వామి, భూషిరెడ్డి, బాలరాజ్, ముత్యాల మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ **షీటీంపై అవగాహన**

టేక్మాల్(మెదక్): మెదక్ ఎస్పీ రోహిణీ ప్రియదర్శిని ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్‌ఐ రమేశ్ సోమవారం షీటీంపై అవగాహన కల్పించారు. మహిళలకు ఎక్కడ ఆపద వచ్చిన పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు.

◆ **విద్యాసంస్థలో ఎన్నికలు**

మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలోని వెంకట్రావ్ నగర్ కాలనీలోనిల సిద్దార్థ్ మోడల్ హైస్కూల్‌లో పాఠశాల విద్యార్థుల సారథులను ఎన్నుకున్నమని పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ చౌదరి తెలిపారు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన ఎన్నికల్లో బాలుర కెప్టెన్‌గా ఎం. విశాల్, బాలికల కెప్టెన్‌గా జి. అమూల్య కీర్తన, బాలుర వైస్ కెప్టెన్‌గా బి. సుమన్‌సాయిస్మరన్, బాలికల వైస్ కెప్టెన్‌గా కే. అర్చనను ఎన్నుకున్నట్లు తెలిపారు. అలాగే ఆరేంజ్, ఎల్లో, గ్రీన్ హౌజ్ విభాగాలతో పాటు వివిధ బ్రాంచ్‌ల్లో కెప్టెన్, వైస్ కెప్టెన్‌లను ఎన్నుకున్నట్లు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి, వివిధ బ్రాంచ్‌ల ప్రిన్సిపాల్స్, ఇన్‌చార్జ్‌లు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

◆ **గొర్రెలు పంపిణీ చేయండి**

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో గొల్ల కురుమలకు ప్రభుత్వం గొర్రెల పంపిణీ కోసం డబ్బులు చెల్లించిన్నప్పటికీ వారికి గొర్రెలు రాలేదని వితేకర్లతో గొల్ల కురుమలు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో 66 మంది లబ్ధిదారులు గొర్రెల యూనిట్ల కోసం డబ్బులు చెల్లించి సంవత్సరం గడిచినా.. ఇప్పటివరకు గొర్రెలు పంపిణీ చేయలేదని గొల్ల కురుమస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై వెటర్నరీ డాక్టర్ సుధాకర్ దేశ్‌ముఖ్ వివరణ కోరగా.. గొర్రెల పంపిణీలో కాస్త ఆలస్యం అవడంతో పై అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో గొల్ల కురుమస్తులు వజ్జ రాజయ్య, బక్కోల పరశురాములు, శెనగపల్లి పరశురాములు, రేగుల మల్లేశం, మల్లగారి దుర్గయ్య, బట్ట మహేశ్, బాలరాజు, భూమయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

◆ **బాధిత కుటుంబానికి అండగా ఉంటా**

చేగుంట(తూప్రాన్): బాధిత కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. మాసాయిపేట మండలంలోని చెట్లతిమ్మయిపల్లి గ్రామానికి చెందిన చిన్నొల్ల ప్రభాకర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్పంచ్ మోహన్‌నాయక్, ఎంపీటీసీ హోలియానాయక్, ఆయా గ్రామాల బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

◆ **సన్మానం**

మనోహరాబాద్(తూప్రాన్): మనోహరాబాద్ నూతన తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌రావును ప్రజాప్రతినిధులు సోమవారం కలిసి సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు రేణుకుమార్, సర్పంచ్ అర్జున్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

◆ **పిల్లుట్లకు 20 గొర్రెల యూనిట్ల మంజూరు**

శివ్వంపేట(నర్సాపూర్): రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా మండలంలోని పిల్లుట్లకు 20 గొర్రెల యూనిట్లు మంజూరయ్యాయి. అందుకు సంబంధించి సోమవారం 18 యూనిట్ల గొర్రెలు గ్రామానికి చేరుకున్నాయని పశు వైద్యాధికారి సంధ్య తెలిపారు.

◆ **ముదిరాజ్‌లకు రెండెకరాల భూమి ఇవ్వాలి**

నర్సాపూర్: పట్టణంలో ముదిరాజ్ కుల సంఘం భవనం నిర్మించేందుకు రెండెకరాల భూమి ఇవ్వాలని నర్సాపూర్ ముదిరాజ్ కుల సంఘం నాయకులు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని కోరారు. సోమవారం సంఘం నాయకుడు జగదీశ్వర్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు బాల్‌రాజ్, నర్సింలు, సాయి, సంతోష్ తదితరులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్‌లో ఆయనను సన్మానించారు. కుల సంఘం భవనం నిర్మించేందుకు రెండెకరాల భూమి ఇవ్వాలని వారు కోరారు.

◆ **నోట్‌బుక్స్ అమ్మితే చర్యలు**

రామాయంపేట(మెదక్): ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రైవేట్ స్కూళ్లలో నోట్‌బుక్స్, బ్యాగులు, ఇతర విద్యా సంబంధిత వస్తువులు అమ్మితే చర్యలు తీసుకుంటామని మండల విద్యాధికారి నీలకంఠం హెచ్చరించారు. సోమవారం మండల వనరుల కేంద్రంలో ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. ఆయా స్కూళ్ల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

◆ **అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ**

అల్లాదుర్గం(మెదక్): మండలంలోని ముప్పారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలను సోమవారం ఎంపీడీఓ శంకర్ తనిఖీ చేశారు. చిన్నారులకు, గర్భిణులకు అందుతున్న పోషకాహారం వివరాలు తెలుసుకున్నారు.

◆ **చేగుంట మాజీ సర్పంచ్ కన్నుమూత**

చేగుంట(తూప్రాన్): గ్రామ పురోహితుడు మాజీ సర్పంచ్ రామనాథ శర్మ (95) సోమవారం సాయంత్రం మృతి చెందారు. దీంతో ఆయన మృతిపై ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీటీసీ వెంకటలక్ష్మి సంతాపం వ్యక్తం చేశారు.

◆ **మిషన్ ఇంద్రధనస్సు**

తూప్రాన్: అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన ఆరోగ్యం అందించేందుకు ప్రభుత్వం మిషన్ ఇంద్ర ధనస్సు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తుందని పీహెచ్‌సీ సీహెచ్‌ఓ బాలనర్సయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని అంగాన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందుతున్న వైద్య పరీక్షలు, పౌష్టికాహారం తదితర అంశాలను పరిశీలించారు.

◆ **రేగోడ్ తహసీల్దార్‌గా కృష్ణ**

రేగోడ్(మెదక్): మండల కేంద్రం రేగోడ్ తహసీల్దార్‌గా కృష్ణ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. రేగోడ్ తహసీల్దార్‌గా పనిచేసిన తహసీల్దార్ లక్ష్మణ్ నిర్మల్‌కు వెళ్లారని ఈ సందర్భంగా ఆర్‌ఐ ఫిరోజ్ తెలిపారు.